క్లుప్తంగా

ఎల్.కోట తహసీల్దార్‌గా కల్యాణ్‌చక్రవర్తి



తహసీల్దార్ కల్యాణ్ చక్రవర్తి

లక్కవరపుకోట: మండల తహసీల్దార్‌గా టి.కల్యాణ్‌చక్రవర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ ఆదిబాబు అనారోగ్యం కారణంగా దీర్ఘకాల సెలవు తీసుకున్నారు. ఆయన స్థానంలో జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న కల్యాణ్‌చక్రవర్తి ఇక్కడికి వచ్చారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

టీడీపీది దిగజారుడు రాజకీయం



ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడుతో కలిసి మాట్లాడుతున్న సత్యనారాయణ

దత్తిరాజేరు: గ్రామాల్లో రోజురోజుకీ టీడీపీ ఉనికి కోల్పోతోందని, దీన్ని నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి ఆపార్టీ నాయకులు దిగజారుడు రాజకీయాలకు దిగుతు న్నా రని ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చప్ప సత్యనారాయణ మండిపడ్డారు. ఎస్.భూర్జవలసలో చప్ప సత్యనా రాయణ నివాసం వద్ద సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తమ గ్రామంలో టీడీపీ వారికే మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు ఆదివారం కండువాలు వేసి వైఎస్సార్‌సీపీ వారు టీడీపీలో చేరినట్లు ప్రచారం చేసుకున్నారని మండిపడ్డారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ పటిష్టంగా ఉందని, ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు పాట్నూరి పాపారావు, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, కె.కొత్తవలస మాజీ సర్పంచ్ రెడ్డి సింహాచలం, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

అభినందన



మౌనికను అభినందిస్తున్న అగ్నిమాపక శాఖాధికారి, సిబ్బంది

చీపురుపల్లి: ప్రపంచ టెన్నీకాయిట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించిన గరివిడి మండలంలోని కె.ఎల్.పురం గ్రామానికి చెందిన రెడ్డి మౌనికను స్థానిక అగ్నిమాపకశాఖ అధికారి డి.హేమసుందరరావు, సిబ్బంది సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా మౌనిక కోచ్ రామారావు మాట్లాడుతూ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన మౌనిక స్థానిక అగ్నిమాపకశాఖ ఆవరణలోని కోర్టులోనే తర్ఫీదు పొందినట్లు తెలిపారు. శిక్షణా సమయంలో మౌనికకు అగ్నిమాపకశాఖాధికారి హేమసుందరరావు పూర్తి సహాయ, సహకారాలు అందజేశారని చెప్పారు. అనంతరం అగ్నిమాపకశాఖాధికారిని కోచ్‌తో బాటు వ్యాయామ ఉపాధ్యాయులు సత్కరించారు. వ్యాయామ ఉపాధ్యాయులు పి.సి.స్వరూప్, కోరాడ వేణు తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించండి

శృంగవరపుకోట: తమ బకాయి వేతనాలను చెల్లించాలని కోరుతూ స్థానిక ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ వర్కర్లు సీఐటీయూ నేతలతో కలిసి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలకు సోమవారం వినతిపత్రం అందజేశారు. గత నాలుగు నెలల వేతనాల బకాయిలను, కాంట్రాక్టర్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నేత మద్దిల రమణ మాట్లాడుతూ 50 పడకల ఆస్పత్రికి శానిటేషన్, సెక్యూరిటీ అంటూ కాంట్రాక్ట్ ఇచ్చి ఇప్పుడు 100 పడకలకు స్థాయిని పెంచి, కార్మికులను పెంచకుండా పనిభారం పెంచడం సరికాదని అన్నారు. జిల్లా కేంద్రంలోని మహారాజా ఆస్పత్రిలో కార్మికులకు ఎప్పటి నుంచి వేతనాలు పెంచారో అదే తేదీ నుంచి ఇక్కడి కార్మికులకు పెంచిన వేతనం అమలు చేయాలని, లేకుంటే నవంబర్ 1వ తేదీ నుంచి కార్మికులు సమ్మెలోకి వెళ్తారని చెప్పారు. శానిటేషన్ వర్కర్లు గణేష్, ఎం.శ్రీను, బి.ఈశ్వరి, వి.రామచంద్ర, వై.అప్పారావు, డి.గౌరి, ఎం.రేణుక, ఎం.కృష్ణ, వై.సన్యాసమ్మ పాల్గొన్నారు.

గాయత్రీదేవిగా అమ్మవారి దర్శనం



దేవుపల్లిలోని రాజరాజేశ్వరీ దేవిఆలయంలో గాయత్రీ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు

బొండపల్లి: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం దేవుపల్లిలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారు భక్తులకు వేదమాత గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి పూజలు చేశారు. అంబటివలసలో భవానీ దీక్షలు తీసుకున్న భక్తులు దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు.

ప్రతీ కుటుంబానికి సొంతిల్లు ఉండాలన్నదే లక్ష్యం



జామి: అలమండలో గృహలబ్ధిదారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

- జగనన్న గృహోత్సవ సంబరాల్లో ఎమ్మెల్యే కడుబండి



జామి: సమావేశానికి హాజరైన గృహలబ్ధిదారులు

జామి: రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి సొంతిల్లు ఉండాలన్నదే సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. అలమండ గ్రామంలో జగనన్న గృహోత్సవ సంబరాల పేరిట మండలంలో ఎస్.కోట నియోజకవర్గం పరిధిలో ఉన్న గ్రామాల గృహలబ్ధిదారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, గిరిజన కార్పొరేషన్ చైర్‌పర్సన్ శోభాస్వాతిరాణితో కలిసి సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్.కోట నియోజకవర్గంలో సుమారు 10 వేల మందికి గృహాలు మంజూరు చేశామని చెప్పారు. సొంత స్థలంలేని వారికి జగనన్న లేఅవుట్‌లు ఏర్పాటు చేసి పట్టాలు ఇచ్చి ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందని, ఇంకా వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి గృహప్రవేశాలకు సిద్ధం కావాలని సూచించారు. సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతీ కుటుంబానికి మేలు జరిగిందని వివరించారు. ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయనన్ని పథకాలను జగన్ అమలు చేస్తున్నారని అన్నారు. నాయుడ బాబు మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను సీఎం జగన్ సాకారం చేశారన్నారు. ఇల్లుతో పాటు స్థలం లేని వారికి జగనన్న లేఅవుట్లలో స్థలాలు మంజూరు చేశారని అన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.80 లక్షల ఆర్థి క సహాయం అందిస్తోందని వివరించారు. మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, మాజీ ఎంపీపీ వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి కాకర్లపూడి సూరిబాబురాజు, వైఎస్సార్‌సీపీ జిల్లాప్రచారక్ విభాగం అధ్యక్షుడు గుడివాడ రాజేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ శీరెడ్డి చందునాయుడు, స్థానిక సర్పంచ్ కోట పాపమ్మ, ఉపసర్పంచ్ లగుడు దేము డు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తహసీల్దార్ జిహేమంత్ కుమార్, హౌసింగ్ ఏఈ వెంకటరావు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

అర్హులందరికీ ఇళ్లు, ఇంటి స్థలం

శృంగవరపుకోట: పేదోడి సొంతింటి కల నిజం చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ఇళ్ల నిర్మాణాల కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరుగారకూడదని ఎమ్మెల్యే శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వీఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీల సమక్షంలో గృహ నిర్మాణాలపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అర్హులైన ఏ ఒక్కరి నుంచీ తనకు ఇంటి స్థలం, ఇల్లు మంజూరు చేయలేదని ఫిర్యాదు వస్తే, దానిలో సిబ్బంది తప్పిదం ఉంటే మాత్రం సస్పెండ్ చేస్తానంటూ గట్టిగా చెప్పారు. ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబం స్థితిని సమీక్షించి, అర్హత ఉంటే వెంటనే వారికి ఇల్లు, స్థలం కోసం దరఖాస్తును ఆన్‌లైన్ చేయాలని చెప్పారు. మండలంలో 3,186 కుటుంబా లకు ఇళ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 1,600 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. ఎస్.కోట పట్టణంలోని జగనన్న లేఅవుట్‌లో 928 కుటుంబాలకు ఇళ్లు మంజూరు కాగా ఇప్పటికి 300 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాయని, ఆలబ్ధిదారులను సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని కోరారు. త్వరలో గృహప్రవేశాల తేదీని ఖరారు చేస్తామన్నారు. వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మోపాడ కుమార్, ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, తహసీల్దార్ డి.శ్రీనివాసరావు, ఎంపీడీఓ శేషుబాబు, హౌసింగ్ డీఈఈ శ్రీనివాసన్, ఏఈ చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ



ఎస్.కోటలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



తిమిడిలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట: 'గడప గడపకు మన ప్రభుత్వం' నిధులతో స్థానిక సచివాలయం-3 పరిధిలో మునసబు వీధి నుంచి జోడు చింతచెట్ల వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సోమవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మోపాడ కుమార్, ఫోక్ అకాడ మీ డైరెక్టర్ వి.రాంబాబు, ఏఎంసీ డైరెక్టర్ పార్వతి, వార్డు సభ్యులు శేఖర్, భారతి, కె.ఈశ్వరి, బి.ఎర్నమ్మ, పి.సంతోష్, ఎస్.గణేష్ ఎంపీటీసీ కె.అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

తిమిడిలో..

తిమిడి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు భూమిపూజ చేశారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ సుధారాజు, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, సర్పంచ్ ఒబ్బిన త్రినాథమ్మ, ఎంపీటీసీ పదాల ధర్మారావు, వాకాడ సింహాచలం, వార్డు మెంబర్ ఒబ్బిన కాటమయ్య, కె.వెంకటరావు, బి.గోవింద, పోతయ్య తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న శ్రీగాయత్రి కళాశాల కరెస్పాండెంట్ శివప్రసాద్

చీపురుపల్లి: రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 కబడ్డీ, ఖోఖో, క్రికెట్ పోటీలకు పట్టణంలోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ క్రీడా మైదానంలో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో డి.దుర్గాప్రసాద్, ఖోఖో పోటీల్లో కె.దేవి, సీహెచ్.భవానీ, క్రికెట్‌లో వై.స్వాతి ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరు త్వరలో చిత్తూరులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. విద్యార్థులను ఆ కళాశాల కరస్పాండెంట్ దాసరి శివప్రసాద్ సోమవారం అభినందించారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

గజపతినగరం: నియోజకవర్గ స్థాయి వైఎస్సార్‌సీపీ సమావేశాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ గజపతినగరం మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి అన్ని మండలాల పార్టీ కన్వీనర్‌లు, జేసీఎస్ కన్వీనర్‌లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఇతర పదవుల్లో ఉన్నవారు, నాయకులు హాజరు కావాలని కోరారు.

సోషల్‌ఆడిట్‌పై ప్రజావేదిక

కొత్తవలస: మండలంలో 2022- 23 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై స్టేట్ రిసోర్స్ పర్సన్ ఎస్.అచ్యుతరావు ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందం వారం రోజులుగా గ్రామాల్లో ఆడిట్ నిర్వహించింది. ఈనివేదికలపై స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ ఏపీడీ ఎస్.జనార్దనరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 25 పంచాయతీల పరిధిలో 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి నెలాఖరు వరకు 1,181 పనులను చేపట్టినట్లు సిబ్బంది వివరించారు. వేతనదారులకు రూ.12.77 కోట్లు, నిర్మాణ పనులకు రూ.8.61 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి మాట్లాడుతూ ప్రజాధనం పూర్తిస్థాయి లో సద్వినియోగం కావాలని, ఎక్కడైనా అవకతవకలు జరిగితే సంబంధిత అధికారులదే బాధ్యతన్నారు. ఎంపీడీఓ వై.పద్మజ, అంబుడ్స్ పర్సన్ అన్నపూర్ణ, కె.సన్యాసిరాజు, పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, ఏపీఓలు వై.జనార్దన్, విజయలక్ష్మి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం



మెరకముడిదాం: చెల్లాపురం శిబిరంలో అందిస్తున్న సేవలపై వైద్యసిబ్బందిని ఆరా తీస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్న ఆకాంక్షతో సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు డాక్టర్ సందీప్ బాబు, పలు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను చీపురుపల్లి, గజపతినగరం, ఎస్.కోట నియోజకవర్గా ల్లోని పలు గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. ఈ శిబిరాలను ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. శిబిరాల వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను సందర్శించారు. శిబిరాల్లో ప్రజలకు వైద్యులు వివిధ వైద్యపరీక్షలు చేశారు. మెరుగైన వైద్య సేవలు, శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని ఆరోగ్య శ్రీ ఆస్పత్రులకు వైద్యాధికారులు రిఫర్ చేశారు. అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు ఉచితంగా అంద జేశారు. శిబిరాలను ఆయా మండలాల అధికారులు పర్యవేక్షించారు. - సాక్షి నెట్‌వర్క్



శృంగవరపుకోట: తిమిడి గ్రామంలోని శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



వేపాడ: నీలకంఠరాజపురంలో ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు, ఇతర ప్రజాప్రతినిధులు



చీపురుపల్లిరూరల్: నిమ్మలవలసలో వృద్ధురాలికి మందుల కిట్ అందజేస్తున్న బొత్స సందీప్‌బాబు



గంట్యాడ: కొర్లాంబిల్లిలో మహిళకు మందులు అందజేస్తున్న ఎంపీపీ హైమావతి, జెడ్పీటీసీ నరసింహమూర్తి



మెంటాడ(గజపతినగరం రూరల్): పాతబగ్గాంలో పౌష్టికాహార ప్రదర్శనను తిలకిస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక, తదితరులు



బొండపల్లి: బొండపల్లి సచివాలయం-2లో వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎంపీపీ చలంనాయుడు,అధికారులు



శృంగవరపుకోట: తిమిడిలో మహిళకు మందుల కిట్ అందజేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం



లక్కవరపుకోట: నిడుగట్టు గ్రామంలో కొవ్వొత్తులు వెలిగించి మానవహారంగా ఏర్పడిన మహిళలు



గజపతినగరం: పురిటిపెంటలో మహిళలతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న ఏపీఎం జగదీష్ కుమార్

బాల్య వివాహాల వల్ల బాలికల్లో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, బాల్య వివాహ రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వెలుగు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పిలుపునిచ్చారు. 'బాల్య వివాహాల రహిత భారత్' కార్యక్రమంలో భాగంగా వెలుగు ఏపీఎంల ఆధ్వర్యంలో గజపతినగరం, ఎస్.కోట, చీపురుపల్లి నియోజకవర్గాల్లోని పలు మండలాల వెలుగు కార్యాలయాలు, గ్రామాల్లో సోమవారం అవగాహన సదస్సులు, కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యసమస్యలను అధికారులు వివరించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం బాల్యవివాహాల నియంత్రణకు తమ వంతు కృషి చేస్తామని మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు.

– గంట్యాడ/ గజపతినగరం/కొత్తవలస/లక్కవరపుకోట/చీపురుపల్లిరూరల్(గరివిడి)/ చీపురుపల్లి



కొత్తవలస: అడ్డూరువానిపాలెం గ్రామంలో వెలుగు అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు



లక్కవరపుకోట: కిత్తన్నపేటలో అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలతో కలిసి ర్యాలీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



లక్కవరపుకోట: ఎల్.కోట బీసీ కాలనీలో కొవ్వొత్తులు వెలిగించి ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు



చీపురుపల్లి: చీపురుపల్లిలో ర్యాలీ ప్రారంభిస్తున్న వెలుగు ఏసీ బంగారమ్మ



గంట్యాడ: వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఏపీఎం శ్రీనివాస్



కొత్తవలస: చింతలపాలెంలో కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న మహిళలు



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు



గంట్యాడ: కొర్లాంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న స్వయం సహాయ సంఘాల మహిళలు

18న కలెక్టర్ ఆధ్వర్యంలో 'జగనన్నకు చెబుదాం'

దత్తిరాజేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ నాగలక్ష్మి అధ్యక్షతన ఈనెల 18వ తేదీన 'జగనన్నకు చెబు దాం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం సోమవారం ఓ ప్రకట నలో తెలిపారు. అన్ని శాఖల అధి కారులు అందుబాటులో ఉంటారని, మండల వ్యాప్తంగా ఉన్న 17 సచివాలయాల పరిధిలో ప్రజలు తమ సమస్యలపై అర్జీలు అందజేయవచ్చని సూచించారు.

సమస్యలన్నీ పరిష్కరిస్తాం..

శృంగవరపుకోట: 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు చెప్పారు. మండలంలోని పెద ఖండేపల్లి గ్రామంలో త్వరలో 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించనున్న నేపథ్యంలో ఆ గ్రామ సచివాలయ ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతూ ఈనెల 9న నిర్వహించిన ఆరోగ్యసురక్ష కార్యక్రమానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న వాళ్లు ఎవ్వరైనా ఇల్లు, ఇంటి స్థలం అడిగితే వారి దరఖాస్తు కచ్చితంగా నమోదై ఉండాలని, సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల దరఖాస్తు ప్రభుత్వం దృష్టికి రాలేదంటే మాత్రం ఉద్యోగులపై వేటు తప్పదని హెచ్చరించారు. గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గడపకూ వస్తానని, సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. సర్పంచ్ యాళ్ల వెంకటరమణ, ఎంపీటీసీ బోదల దేముడు, వైస్ ఎంపీటీసీ పినిశెట్టి రరమణ, ఏఎంసీ డైరెక్టర్ పార్వతి, నాయకులు వి.రాంబాబు, కె.వెంకటరావు, మోపాడ కుమార్, కె.అప్పయ్య, కె.జయశంకర్, పాల్ కుమార్, చింతల నారాయణమూర్తి, ఎంపీడీఓ శేషుబాబు, తహసీల్దార్ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రూ.49.21 లక్షలతో మార్చురీ నిర్మాణం



మార్చురీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ శిరీష తదితరులు

చీపురుపల్లి: పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ) ఆవరణలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ చొరవతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐఓసీఎల్) మంజూరు చేసిన సీఎస్ఆర్ నిధులు రూ.49.21 లక్షలతో మార్చురీ గది నిర్మాణానికి ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష సోమవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో మార్చురీ గది లేక ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించిన ఎంపీ చంద్రశేఖర్ ఐఓసీఎల్ యాజమాన్యంతో మాట్లాడి మార్చురీ నిర్మాణానికి నిధులు తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. ఈ నిధులను మార్చురీ నిర్మాణంతో మృతదేహాలను ఉంచేందుకు రెండు ఫ్రీజర్ బాక్సులు కొనుగోలుకు వెచ్చించనున్నట్లు చెప్పారు. ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్దనరావు, చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగి రి సుధారాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, గిరడ రాందాసు, ఇప్పిలి గోవింద, బెల్లాన త్రినాథరావు, ఇప్పిలి తిరుమల, అప్పికొండ ఆదిబాబు, సతి వాడ అప్పారావు, మంగళగిరి శ్రీను, కింతలి మధు, ఎస్.వి.జి.శ్రీనివాసరావు, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.పి.వి.నాయక్ తదితరులు పాల్గొన్నారు.